ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

# రచన

ఇంటింటిపత్రిక

ఏప్రిల్ 2005
100 పేజీలు
రు. 20/- :: US $ 6




పిల్లలకే స్వరాజ్యం వస్తే...
బాల

బాలన్నయ్యకు జేజేలు



వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044



# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)** **న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (గుమ్మలు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు
మాస్టర్ కుందు

పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య
చెరువు ఆంజనేయ శాస్త్రి

పిల్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగారావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాంబు)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

---

**నాలుగు భాగాల ఈ బృహత్ సంపుటి సెట్ ఖరీదు : రు. 558/- మాత్రమే!**

Mode of Payment: M.O./D.D./Cheque drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044

















# శ్రీ పార్థివనామ సంవత్సర దీపావళి సందర్భంగా
# శ్రీమతి నరశిపురం ఆదిలక్ష్మి విశ్లేషణాత్మక నవలల పోటీ

## మొత్తం బహుమతులు : రు. 70,000/-

ఆధునిక ఆంగ్ల సాహిత్యంలో విషయ సంపద పుష్కలంగా గుప్పించిన విశ్లేషణాత్మక నవలలు ప్రచురింపబడి, అనేక ప్రపంచ భాషలలో అనువదింపబడి మిలియన్ల కొద్దీ ప్రతులు అమ్ముడుపోతున్నాయి. ఏ విషయాన్నిగానీ, వ్యవస్థనుగానీ తీసుకుని రాసినా అవి ఆ నవల కథాకథనంలో ఇమిడిపోయి ఉండడం, ఆపకుండా చదివించే శిల్పం ఉండడం, ఆ నవలల విజయానికి ముఖ్య కారణాలు.

ఆర్థర్ హెయిలీ 'హోటల్', 'ఎయిర్‌పోర్ట్', 'ద ఈవెనింగ్ న్యూస్' నవలల్లో ఆయా వ్యవస్థల గురించీ; ఇర్వింగ్ వాలెస్ 'ద సెవెంత్ సీక్రెట్'లో హిట్లర్ అనాడు బ్రతికి బయటపడి ఉండి ఉంటే అన్న అంశం గురించీ; జెఫ్రీ ఆర్చర్ 'ద ప్రాడిగల్ డాటర్'లో విదేశీ రాయబార వ్యవస్థ గురించీ; జాన్ గ్రిషమ్ అమెరికా న్యాయ వ్యవస్థ గురించీ అత్యద్భుతంగా వివరిస్తారు.

ఇలాంటి ప్రయత్నం కొంతలో కొంత తెలుగులోనూ జరిగింది. యండమూరి వీరేంద్రనాథ్ 'స్టాక్ హోమ్' గురించీ; సూర్యదేవర రామ్‌మోహనరావు 'మోడలింగ్' గురించీ; స్పార్టకస్ 'పోలీసు వ్యవస్థ' గురించీ; డా. కొమ్మూరి వేణుగోపాలరావు 'హౌస్ సర్జన్ల' గురించీ; డా॥ చిత్తర్వు మధు వైద్యవృత్తిలోని వివిధ అంశాలను స్పృశిస్తూ 'ఐసిబిసియు', 'బై బై పోలీనియా'; వెబ్‌సైట్ల గురించి 'సాలెగూడు' రాశారు.

అయినా మరింత స్పష్టతతో విశ్లేషణాత్మక నవలలు తెలుగులో రావాలన్న ఆకాంక్షతో, అశాభావంతో ప్రొఫెసర్ నరశిపురం మురళీమోహన్‌గారు (బెంగళూరు) తన తల్లిగారి పేరిట ఈ నవలల పోటీ నిర్వహించడానికి ముందుకు వచ్చారు. శ్రీమతి ఆదిలక్ష్మిగారు 83సం॥ వయసులో కూడా సంపూర్ణారోగ్యంతో తన పనులు తాను చేసుకుంటూ, ఈనాటికీ అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు చదువుతూ కొంగ్రొత్త విషయాలకోసం అన్వేషించే నిత్య పఠన పిపాసి.

తెలుగు నవలా రచయితలు క్రొత్త క్రొత్త వ్యవస్థలనూ, విషయాల్నీ ఎంపిక చేసుకుని కూలంకషంగా అధ్యయనం చేసి అపురూపంగా రాయాలన్నది నిర్వాహకుల అభిమతం! ఉదాహరణకు సైబర్ క్రైమ్‌లు; ఇ-బ్యాంకింగ్ ఉపయోగాలు - బలహీనతలు - నేరాలు; సాఫ్ట్‌వేర్ రంగం; గత చరిత్రలోని, పురాణాల్లోని విశేషాంశాలను నేటి సమాజ స్థితిగతులకు అన్వయిస్తూ.... ఇలా లెక్కకు మించిన అంశాలు ద్యోతకమవుతాయి. ఇలాటివే కాక విలక్షణమైన మరే విషయాన్నైనా ఎంచుకునే స్వేచ్ఛ రచయితలకు ఉంది. కావల్సింది నిజాయితీతో కూడిన పరిశోధన, చకచకా చదివించేటటువంటి శైలి, శిల్పాల మీద పట్టు. అవి మన రచయితల్లో చాలామందికి పుష్కలంగా ఉన్నాయనీ, వాటికి ఈ పోటీ పదును పెట్టగలదని ఆశించడం అత్యాశ కాదు గదా!

*నియమాలు, నిబంధనలు :*

1. ఆంగ్ల నవలలను ఆదర్శంగా తీసుకోవచ్చుగానీ అనుసరించడం తగదు.
2. కథా వస్తువును బట్టి నిడివి. ఉజ్జాయింపుగా 250 పేజీలు, కేటాయించుకుంటే సరిపోతుంది. ఇంతకు ఎక్కువైనా, తగ్గినా పేచీ మాత్రం ఉండదు.
3. చివరగా ఎంపికైన నవలల సంఖ్యను బట్టీ, స్థాయిని బట్టీ బహుమతి మొత్తాలు నిర్ణయించడం జరుగుతుంది.
4. నవలలను 'ఐ లిప్'లో చేసినవైతే 'సాఫ్ట్‌కాపీ' పంపితే సరిపోతుంది. లేదంటే మామూలుగా ఒక ప్రక్క వ్రాసి పంపినా అభ్యంతరం ఉండదు.
5. వ్రాత ప్రతి మీద రచయిత పేరు గానీ, చిరునామాగానీ రాయకూడదు. విడిగా రాసి పంపాలి.
6. నవల ఎంపికకాని పక్షంలో రిజిష్టర్డ్ పార్సిల్ పోస్ట్ ద్వారా త్రిప్పి పంపడానికి సరిపడ్డ పోస్టల్ స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవర్లు జతచేయాలి.
7. పోటీలో బహుమతి పొందిన నవలలు 'రచన'లో సీరియల్‌గా ప్రచురింపబడతాయి. ఆ మీద నిర్వాహకుల వెసులుబాటును బట్టి పుస్తక రూపంలో కూడా ప్రచురింపబడే అవకాశం ఉంది. ఇందుకుగాను ప్రత్యేకించి పారితోషికం అంటూ ఉండదు. పుస్తక రూపంలో వచ్చినట్లైతే రచయితకు ఇరవై అయిదు కాపీలు పంపబడతాయి.
8. పోటీకి వచ్చిన నవలలు ఏవీ బహుమతి పొందడానికి తగిన స్థాయిలో లేవనుకుంటే పోటీని రద్దు చేసే హక్కు నిర్వాహకులకు ఉంటుంది.
9. ఈ పోటీ నిర్వహణలో తుది నిర్ణయం 'రచన' సంపాదకులదే!

*ముఖ్యగమనిక :* ఈ పోటీకి నవలలు తయారు చేయడానికి రచయితలకు స్పష్టంగా "ఏడు నెలల" గడువు ఇస్తున్నాము.

ఫలితాలు 'దీపావళి సంచిక'లో ప్రచురింపబడతాయి.

నవలలు పంపవలసిన చిరునామా : సంపాదకుడు, 'రచన' మాసపత్రిక

1-9-286/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044

## ముగింపు తేదీ : 31-7-2005

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) :APRIL, 2005. RNI NO. APTEL/2001/4453 : POSTAL REGN. NO. H/SE-745/2003-2005



వాహిని బుక్ ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly



వడ్డాది పాపయ్య, బాపుగారల వర్ణ ముఖచిత్రాలతో





## 14 సం॥ల బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి : 1200 పేజీలు

ప్రప్రథమ పిల్లల సచిత్ర మాసపత్రిక వ్యవస్థాపక సంపాదకులు శ్రీ న్యాయపతి రాఘవరావుగారి శతజయంతి సందర్భంగా 'బాల - విహంగ వీక్షణ సంపుటి' అపురూపంగా వెలువడుతోంది. 23-4-2005న శతజయంతి వేడుకలలో ఆవిష్కరింపబడుతుంది.

14 సంవత్సరాలలో ప్రచురింపబడ్డ 'బాల' సంచికలు 170 (అందులో కొన్ని సంచికలు అలభ్యాలు). రమారమి 13,600 పేజీల నుండి ఎంపిక చేయబడ్డ రచనలతో దాదాపు 1200 పేజీల 'బాల-విహంగ వీక్షణ సంపుటి', నాలుగు భాగాల సెట్‌గా, మళ్ళీ మళ్ళీ ఉపయోగపడే ప్రత్యేక ప్యాకింగ్‌తో ప్రచురింపబడుతోంది. ప్రత్యేకాకర్షణగా అన్ని సంచికల ముఖచిత్రాలు (కొన్ని రంగుల్లో కూడా) ఈ సంపుటిలో చోటుచేసుకుంటున్నాయి.

- **1200 పేజీల 'బాల - విహంగ వీక్షణ సంపుటి' సెట్ ఖరీదు : రు. 558/-లు మాత్రమే.**
- **23 ఏప్రిల్ 2005 లోపల కొనుగోలు చేసేవారికి కేవలం రు. 450/-లకే లభ్యం.**

నగదు / చెక్ / డి.డి./ ఎం.ఓ. ద్వారా **"Vahini Book Trust"** పేరిట **"Hyderabad"**లో చెల్లింపబడే విధంగా రు. 450/-లు పంపిన వారికి 'బాల - విహంగ వీక్షణ సంపుటి', ఖర్చులు భరించి, రిజిష్టర్డ్ పోస్టు ద్వారా, 23.4.2005 తర్వాత, పంపడం జరుగుతుంది. వి.పి.పి. పద్ధతి లేదు.

- 'రచన' శాయి
(సంచాలకుడు)

ఫోన్ : 040 - 2707 1500

ముఖ్యసూచన : 'బాల-విహంగ వీక్షణ సంపుటి' మీ స్వంతానికే కాకుండా భవిష్యత్తులో మీకు కావలసినవారికి బహుమతిగా ఇవ్వదానికి కూడా తగినది. అందుకే మరిన్ని కాపీలు కొని భవిష్యత్ తరాల బాలలకు అపురూప బహుమతిగా అందించి ఆనందం పొందండి! (లేదా) ఇప్పుడే ఎవరికైనా బహుమతిగా పంపాలనుకుంటే వారి చిరునామా అందజేస్తే మీ తరఫున మేమే పంపగలము.

బాలన్నయ్య, బాలక్కయ్యలకు ఘన నివాళి ఈ బృహత్ 'బాల' సంపుటి!

























సంపుటి : 5
సంచిక : 1
ఏప్రిల్: 2005

ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : అలనాటి 'బాల' బాల చిత్రకారులు : వడ్డాది పాపయ్య; బాపు; వి. వెంకటరావు; బి.వి. సత్యమూర్తి

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net www.rachana.net

సంపాదకీయం..... 5

## కథలు

రెండు రెళ్ళు - రారాజు ... 11
అనగనగా ఒక మంచి కథ
ఔరా (చాలా పెద్ద కథ) - పోరంకి దక్షిణామూర్తి ... 35
అప్పన్నా తనా మనా - వసుంధర ... 45
కథాపీఠం :: విషబీజం - జక్కాన సింహాద్రినాయుడు ... 77
కథాప్రహేళిక :: పెళ్ళి - ఘండికోట బ్రహ్మాజీరావు ... 90

## సీరియల్ రచనలు

ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 16
హౌస్ సర్జన్ - కొమ్మూరి వేణుగోపాలరావు... 51
ఇంత రక్తపాతం ఎందుకు? ... 81
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## విశేష రచన

మరుగుపడిన మాణిక్యం - మాస్టర్ విశ్వం ... 24
- కంపల్లె రవిచంద్రన్

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

## ప్రత్యేక రచనలు

బాలలకే స్వరాజ్యం వస్తే.... అక్కడక్కడక్కడా
- బాపు
బాలన్నయ్యకు జేజేలు ... 12
- ముళ్ళపూడి వెంకటరమణ

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 28
సాహితీవైద్యం - వసుంధర ... 30
రచనా సమీక్ష ... 93

వచ్చే సంచికలో...

సత్యజిత్‌రాయ్ కథ
**ఇద్దరు మెజీషియన్లు**

సుప్రసిద్ధ చిత్రకారుడు
డా॥ యస్.వి. రామారావు ప్రత్యేక రచన
**- డా॥ సంజీవదేవ్**

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



రేడియో పిల్లల తెలుగు ప్రోగ్రాములు



# బాల
## పిల్లల బొమ్మల పత్రిక

**(13-4-1905 :: 24-2-1984)**

'బాలానందం' – 'బాల' రెండూ రెండు కళ్ళుగా, తెలుగు బాలబాలికల మానసిక మనో విజ్ఞాన వికాసాలకి మూడు దశాబ్దాలు ఎనలేని సేవ చేసిన శ్రీ న్యాయపతి రాఘవరావు(రేడియో అన్నయ్య – బాలన్నయ్య)గారి శతజయంతి ఉత్సవం **(హైదరాబాద్ : రవీంద్రభారతి : 23-4-2005)** వైభవోపేతంగా జరపడానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆ వేదిక మీదనే **'బాల – విహంగ వీక్షణ సంపుటి'** ఆవిష్కరణ కూడా జరుగనున్నది.

దాదాపు పదిహేనేళ్ళపాటు ఒక వ్యక్తి (సంస్థ కాదు) ఒక పత్రికను – అందులోనూ పిల్లల పత్రిక – నడపడం అసిధారావ్రతం లాంటిది. అదెంతగా నడిపే వ్యక్తిని మానసిక, ఆర్థిక ఒత్తిడులకు గురిచేస్తుందో స్వానుభవంలో తెలియవచ్చింది. అలా ప్రప్రథమ పిల్లల పత్రికను అనితరసాధ్యంగా నడిపి మరెన్నో పిల్లల పత్రికల ప్రచురణకు మార్గదర్శి అయిన బాలన్నయ్య, బాలక్కయ్యగార్ల దివ్యస్మృతికి ఈ సంచికను అంకితం చేస్తున్నాము.



**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




ఫిబ్రవరి 'రచన' తొలిసారిగా చూసాను. వెంటనే కొన్నాను. ఇంతవరకూ ఈ పత్రిక ఎందుకు చదవలేకపోయానా అని అన్పిం చింది. శీర్షికలన్నీ బాగున్నాయి. మళ్ళీ మళ్ళీ చదవాలనిపించేలా ఉన్నాయి. కొ.వే.రా. గారు మా అభిమాన రచయిత. వారి రచన 'హౌస్ సర్జన్', సూపర్బ్‌గా ఉంది.

"కుక్కగారు" హాస్యపూరితంగా ఉంది.

***కరణం శివానందరావు***, కర్నూలు

'రచన' మార్చి '05 సంచిక చదవడం ఇదే మొదలు, 'రచన' వినూత్నంగా ఉంది. అంత సుదీర్ఘ విశ్లేషణలు, కథలు చదివే ఓపిక ఉందా పాఠక జనులకు అని అనుమానము. "పజిలింగ్ పజిల్" వినూత్న రీతిలో కుతూ హలంగా ఉంది. సాధారణ పాఠకునికి, సాధారణ "ఉత్తర" శీర్షిక ఒకటుంచండి. "కుచేలుని బ్రతుకు మాది" అంటున్నారు '.......'వంటి పత్రికలు బాగా బ్రతుకు తున్నాయి. మన పత్రిక 'రచన' వెల. రూ. 20/- మంచి రేటే. తెలుగు దిన పత్రికల తదుపరి ఇంత ఖరీదైన, మాసపత్రిక మరొక పత్రిక లేదనుకుంటాను. "రచన" బ్రతక దంటూ, బ్రతికించమంటూ ఆవేదనా పూరిత ప్రకటనలు, పాఠకునికి విసుగు కల్గించక మానని అంశము. మీరు ఎదగాలి. ఎటు లైతేనేమి.

'రచన' శైలి రమ్యంగా ఉంది. 'రచన' గడచుటకు వాపోవాలా?

***వాస్తు రామచంద్ర***, నెల్లూరు

పెద్దాడ వెంకటేశ్వర్లుగారి "రచన - ఒక వ్యసనం" చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. చాలా చక్కగా వ్రాసారు. ముఖ్యంగా ఆ వ్యాసానికి (కథకి) చిత్రం నన్నాకర్షించింది.

'రచన' అందగానే నేను 'పజిలింగ్ పజిల్'లో నా పేరు కోసం వెతక్కుంటాను. పేరు పడితే సంతోషిస్తాను. లేకపోతే తప్పె క్కడుందో చూసుకుంటాను. ఆ తరువాత కొత్త, పజిల్‌కు వెళ్ళిపోతాను. ఇంచుమించు అది పూర్తయ్యేవరకు నాకు నిద్ర పట్టదు. ఆ పజిల్ పట్టుకుంటే నాకున్న బాధలు, సమస్యలు ఏమీ జ్ఞాపకం రావు. ఇది వ్యసనమా లేక వ్యాపకమా! ఏది ఏమయినా నాకు శాంతి దొరికే సమయం. అంతేకాక ఈ వ్యాపకం వలన నేను శబ్దరత్నాకరం తిరగవెయ్యటం జరుగుతుంది. అందువలన నేను కొన్ని తెలుగు పదాలకు అర్థాలు తెలుసుకుంటున్నాను. తెలుగంటే నాకు ప్రాణము. కాని ఆ భాషలో నేనింకా మొదటి మెట్టులోనే వున్నాను. దయచేసి మాలాంటి పాఠకులు ఇంకా ఇంకా 'శబ్ద రత్నాకరము' తిరగవెయ్యవలసిన అవసరం వచ్చేటట్లుగా 'పజిలింగ్ పజిల్'ను కూర్చమని ప్రార్థిస్తు న్నాను.

***న్యాయపతి వెంకటమణి***,
భువనేశ్వరం

మేము 'రచన' అభిమానులము. ఖచ్చితంగా చెప్పాలంటే 'పజిలింగ్ పజిల్' అభిమానులము. ఆ శీర్షిక కోసమే 'రచన' కొంటున్నామంటే అబద్ధము కాదు.

ఇంతకు మునుపు కూడా రెండు, మూడు ఉత్తరాలు ఈ శీర్షిక గురించే రాసాము. అప్పుడు - ఇంగ్లీషు, సినిమాల గురించి రాసాము. అవి వేయటం తగ్గించారు. కాని దాని బదులుగా తమిళం - కన్నడం (ఇతర భాషల గురించి) (ఆధారాలలో) ఇస్తున్నారు. అంతేకాకుండా ఈ మధ్య 4, 5 నెలల నుంచి ఇచ్చే ఆధారాలు కూడా చాలా అధ్వాన్నంగా ఉంటున్నాయో చెప్పనక్కరలేదు. వీటి గురించి మీకు ఎవరూ ఉత్తరాలు రాయటం లేదా? మీరు అసలు వాటిని చదువుతారా? అని మా సందేహం -

ఇంతకు ముందు 'రచన' వస్తే ముందుగా మేము చూసే శీర్షిక 'సంపాదకీయమే'. తరువాత పజిలింగ్ పజిల్. అది పూర్తి చేయాలంటే షుమారు 15 రోజులు పట్టిందే. తెలుగు నిఘంటువులు, సాహిత్య పుస్తకాలు చూడవలసి వచ్చేది. ఈ మధ్య ఇది పూరించాలంటే బాధగా ఉంటోంది. ఆ ఆధా రాలను చూస్తే - ఉదాహరణగా చూపించు దామంటే 1, 2 కాదు చాలా వరకు అలాగే ఉంటున్నాయి. ఈ మధ్య విజేతలు ఎవరు ఉండటం లేదు. దాన్ని బట్టి అయినా మీకు అర్థం అవుతుందని అనుకుంటు న్నాము.

పజిలింగ్ పజిల్ గడుల పేజీని కాస్త కుడి వైపుకి జరిపి కత్తిరించటానికి వీలుగా ఇస్తున్నారు. అంతేకాకుండా గళ్ళు కూడా పెద్దవిగా అక్షరాలు పట్టేటట్టుగా ఉంటు న్నాయి. కాని ఆ బాధని ఇప్పుడు కూపన్లలో చూపిస్తున్నారు. కూపను గీతల మీద చిరు నామా రాయాలంటే స్థలము సరిపోవటం లేదు. పైగా కత్తిరించాలంటే కూపను సగము పిన్‌లోకి పోతోంది. చిరిగిపోయి రాయడానికి రావటం లేదు. ఈ విషయము కూడా గుర్తు ఉంచుకుంటారని భావిస్తున్నాను.

నిర్వాహకులు సత్యం మందపాటిగారు అంటే ఆంధ్రభూమి వారపత్రికలో ఎన్నారై కబుర్లు వ్రాస్తున్నారు. ఆయన - ఈయన ఒకరేనా?

***మీనాకుమారి***, సికింద్రాబాద్

*(అవును - ఒకరే! -సం॥)*

ఫిబ్రవరి సంచికలో శ్రీ ఎలక్ట్రాన్‌గారి పుస్తక సమీక్షకు 'నన్నయ్య బి.ఎ.' అని పేరు పెట్టడం వినూత్నం. శ్రీ వావిలాల వాసుదేవ శాస్త్రిగారి రచన 'నందకరాజ్యము" గురించి బ్రాహ్మణులలో 'నియోగి', 'వైదీకుల' వైషమ్యాలు దోహదం చెయ్యడం ఈ కృతికి కారణమైనా సమీక్షకుని మాటలో అన్ని కులాలలకు వర్తిస్తుందని చెప్పడం అసత్యం కాదు. ఆ రోజుల్లో సంస్కృతాంధ్ర భాషలో కాక ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించి సాక్షాత్తు ఆంగ్లేయునిచే ఉపాధ్యాయునిగా నియోగించ బడడం, ఆయన సామర్థ్యానికి నిదర్శనం. శ్రీ వాసుదేవశాస్త్రిగారు (1851- 1897), కందుకూరి వీరేశలింగం పంతులుగారు (1848-1919), వడ్డాది సుబ్బరాయ కవి

(1855- 1938), రాజ మహేంద్రవర కవిత్రయంగా సంబోధించడం సమీక్షకుని నిశిత సాహిత్య పరిశీలనకు నిదర్శనం. శ్రీ వాసుదేవ శాస్త్రిగారి పరిచయ వ్యాసం బాగుంది. ఇటువంటి వారి గ్రంథాలే కాక గ్రంథ రచయితల జీవన క్రమం పరిచయం చేసినందుకు 'రచన'కు, పరిచయం చేసిన శ్రీ 'ఎలక్ట్రాన్'గారిని అభినందిస్తున్నాను. ఆంగ్ల పద్యం "Full Many Gem of purest ray lies unfathomed under the sea " ఇటువంటి ఎందరో మహానుభావుల రచనలు వెలికి తీయడం అవసరం.

శ్రీ వై. రాంబాబు & శాయిగార్ల కథలే కాక, ఆ రచనల నేపథ్యం గురించి శ్రీ శాయిగారి వివరణ చాలా బాగుంది. ఔత్సాహిక రచయితలు తప్పకుండా ఇవి చదివి ఒక చిన్న ఉదంతాన్ని "కథ"గా ఎలా మార్చవచ్చో తెలుసుకుంటారు.

డా॥ఎ. సుబ్బారావుగారి "ఎండ్‌గేమ్" తల్లిదండ్రులు ఎంత చేసినా తమ పిల్లలు అర్థం చేసుకోలేరేమో అనే అభిప్రాయం ఏర్పడుతుంది. ప్రత్యేకించి ఈనాటి సమాజంలో నైతిక విలువల కంటె "ఆర్థిక" స్వార్థపూరిత విషయాలే చోటు చేసుకుంటున్నాయి. "కథాపీఠానికి" తప్పకుండా "ఈ కథ" రచయిత అర్హులే.

"కుక్కగారు" కథ కూడా బాగుంది. సాధారణ పేద, మధ్య తరగతి మనిషి "మళ్ళీ జన్మంటు ఉంటే డబ్బులేని వాడిగా కాకుండా డబ్బున్నవాడి కుక్కగా పుట్టించమని వేడుకోవడం" తప్పు కాదేమో?

ఈ సంచిక గురించి రాయడం మరో రచనన్ని కాగితాలు పడతాయని ఇంతటితో ముగిస్తున్నాను.

***పెద్దాడ వేంకటేశ్వర్లు,*** *సి.కా.నగర్*

నేను మీ రచనాభిమానిని. నేను ఈ మధ్యనే 'రచన'ను చదవడం మొదలు పెట్టాను. మావారి ద్వారా నేను 'రచన' సౌరభాలను ఆస్వాదించే అవకాశం కల్గింది. ఇంత మంచి పత్రికను నేను ఇంతవరకూ ఎందుకు గమనించలేదా అని సిగ్గు వేసింది. మీ (మా) ఫిబ్రవరి సంచికలో 'కథాపీఠం' అర్హత పొంది ప్రచురించిన "ఎండ్‌గేమ్" కథ నిజంగా చాలా బాగుంది. చాలా సున్నితమైన అంశాన్ని రచయిత సుబ్బారావుగారు తనదైన శైలిలో అతి అద్భుతంగా చెప్పారు. నాకు కథలో చివరలో చదరంగం ఆటతో ఉపసంహరణ చెప్పడం చాలా బాగా అనిపించింది. మీరు ఇలాంటి మంచి మంచి కథలను ప్రచురించి మాలాంటి భాషాభిమానులకు ఆనందం కల్గిస్తారని ఆశిస్తు న్నాను.

***గ్రంథి సుధామణి,*** *శంకర్‌నగర్*

సాహిత్యాభిమానులకి విలువైన కథలు అందించే ఘనాపాటి 'రచన'. మార్చి, 2005లో జి. వెంకటకృష్ణ కథ 'కన్నీటి స్పర్శ' – నాకెంతో నచ్చింది. మెచ్చుకోడానికి కారణం – చదివే పాఠకుల కళ్ళ నుండి నిశ్శబ్దంగా జారిపడే కన్నీరు, దేహపు మట్టిలో ఆత్మీయత ప్రేమానుబంధాల పూలు పూసి మోడుపోయిన మానవత్వపు మొక్కను చేరి, మంచితనపు మనిషి తత్వాన్ని చిగురింపజేసి ప్రేమ పుష్పాన్ని పూయించి, పరిమళింపజేస్తుంది!! ఆ జ్ఞానాన్ని తెలుసుకో గలిగే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది.

రచనకి, రచయితకి అభినందనలు.

**చెళ్ళపిళ్ళ మూర్తి,** *బొబ్బిలి.*

ఫిబ్రవరి 'రచన' అలా తెరవగనే, 'కోటి వెలుగు తేరా' అన్న కవిత, మనసును అయస్కాంతంలా ఆకర్షించి, తరువాత పేజీ తిప్పనీయలేదు! ఎంతో బాగున్న కథలను, కవితలను కూడా రెండు, మూడు సార్లకంటే ఎక్కువ చదవని నేను, ఈ కవితను వెంటనే రెండుసార్లు చదివి, తర్వాత మళ్ళీ మళ్ళీ చదివాను! తమ బిడ్డల ఉన్నతి కోసం ఎంతో శ్రమించి, వాళ్ళు విదేశాలకు వెళ్ళాలని కూడా, మనసారా కోరుకుని, వాళ్ళు వెళ్ళాక పరితపించడం, ఈ కవితలోని ప్రతి అక్షరంలో నిక్షిప్తమై ఉంది. పిల్లలు తిరిగి స్వదేశం రాలేకపోవడం, తల్లిదండ్రులు వెళ్ళి అక్కడ ఉండలేకపోవడం – మనం వింటున్న, చూస్తున్న విషయమే!

'ఫిరంగిలో జ్వరం' ఒక మంచి కథ. నడుస్తున్న చరిత్రకు ప్రతిరూపం. పాత కథలను మళ్ళీ చదవడం ఒక గొప్ప అనుభూతి. నవలలకు ఎక్కువ పేజీలు కేటాయించడం వల్ల కథల సంఖ్య తగ్గిపోతున్నదేమో అనిపిస్తుంది. 'రచన' ఇక నిలదొక్కుకున్నట్లే అన్న ధైర్యం కలుగుతుంది. ఇది, మీ కృషికి, పట్టుదలకు ఫలితం అని చెప్పక తప్పదు.

***ఎం.పి. పద్మావతి (వాచస్పతి),***
తిరుపతి



# బాలన్నయ్యకు జేజేలు

ముళ్ళపూడి వెంకటరమణ



***రారె చిన్ని పిల్లలార***
***రారె చిట్టి తల్లులార***
***ఆట పాటలన్ని చేరి***
***ఆడికూడి పాడుదాం – ఆడుదాం***

***దాచుకోండి పుస్తకాలు***
***పాఠములిక చాలు చాలు***
***చేయి చేయి కలిపి – చెంగు***
***చెంగున పరుగెత్తుదాము.***

1944లో బాలన్నయ్యగారు నేర్పిన ఈ పాట ఇంకా జ్ఞాపకం వుంది. అంటే ఈ పాటకు 60 ఏళ్ళు. సిక్స్‌టీ యియర్స్! అన్నమాట.

రేడియో అన్నయ్యగారే పక్కన వుంటే – 'సిక్స్‌టీ యియర్స్' అన్నమాట వినివుంటే – "అ–బ్బా! అరవై చెవులే!!" అంటూ 'హహహహ' అని నవ్వేవారు. పక్కన అక్కయ్యగారే వుంటే ఆవిడా నవ్వేసి – "చెవులు కాదండి – EARS కాదు – YEARS అంటే ఏళ్ళు అన్నమాట" అని సరిదిద్దేవారు. "ఏవిటీ నా earsకి 60 years లు! నో నో – నాకు నలభై చెవులే?! ఫార్టీ యియర్సే?!" అని మళ్ళీ నవ్వించేవారు.

ఆలిండియా రేడియో స్టేషన్‌లో ఆదివారం మధ్యాహ్నాలు ఇలా వుండేవి. ఆరు మాటలూ పాటలూ, అరవై కేరింతలూ తుళ్ళింతలూ, అంతా పిల్లలమయం. అందులో మేమిద్దరం – బాపు, నేనూ.

మెడ్రాసు ఎగ్మూరులోని మార్షల్స్ రోడ్డులో వుండేది ఆలిండియా రేడియో స్టేషన్. దిబ్బరొట్టెల్లా వుండే లావుపాటి తలుపులు.... వెనక ఏర్‌కండిషన్ చల్లహా.... చాక్లెట్లూ బిస్కట్ల వాసన వేసేది – ముక్కులు ఎగబీల్చి మరీ ఆనందించేవాళ్ళం – తెలీకుండా బుజాలెగరేసేవాళ్ళం – గెంతుతుండే వాళ్ళం – మా పేర్లు రేడియో జిలేబి – రేడియో మిరపకాయ, పొట్టిబావ – చిట్టి మరదలు, రేడియో తాతయ్య, జేజి మావయ్య – ఇలా ఎందరో.

'బుజాలెగరేస్తారేమర్రా' అంటూ నవ్వుతూనే

బుజ బుజ రేకుల పిల్లుందా –
బుజ్జారేకుల పిల్లుందా–
సామీ దండల పిల్లుందా –
పెళ్ళికి వచ్చే పిల్లుందా –

అంటూ పాట కట్టేసేవారు – పిల్లుందా అంటే పిల్లి కాదు పిల్ల అంటూ నవ్వుతూ వరస కట్టేవారు పాడేవారు – పాడించేవారు – ఆడేవారు ఆడించేవారు.

ఆదివారం అంటే మాకు పండగే పండగ. శనివారం పొద్దుటినుంచి ఇంట్లో రేడియో సందడే. పొద్దున్నే లేచి చద్దన్నాలు తినేసి చొక్కా లాగూ వుతికేసి, చిరుగులు కుట్టేసి, చెంబిస్త్రీ చేసేసి, హోం వర్కు కూడా చేసేవాళ్ళం. ఎందుకంటే ఆదివారం పొద్దున్నే పది గంటలకి రేడియో వాను వచ్చేది. అది కారు కన్న పెద్దది. బస్సు కన్న చిన్నది. అందులో 'ఎక్కుతుంటేనే హోంవర్కు చేశావా?' అని అడిగేవారు. యస్సంటే ఆవేళ నాటకంలో మంచి వేషం – ఇంకా లేదు అంటే చిన్న వేషం. అబద్ధం చెప్పితే నో వేషం.

ఆ వాన్‌లో పదిమంది కూర్చోవచ్చుగాని మేము పాతికమంది కూర్చునేవాళ్ళం. ఒకరి వడిలో ఒకరు కూర్చుని, కొందరు నుంచునీ, అంతా కోళ్ళగంపలా వుండేది. వాను డ్రైవరు అబ్దుల్లా, 'సుదు మూంజి' అంటే ధుమ ధుమ లాడుతూ భయపెట్టేలా వుండేవాడు. కానీ ఎప్పుడైనా చోటు చాలక ఒక పిల్లాడు మిగిలి దిగిపోతే వాడిని తన వడిలో కూర్చోపెట్టుకునేవాడు. నాకోసారి అలాగే జరిగింది. అప్పుడు పోలీసు వాడిని ట్రైము అడిగేసినంత గొప్పగా ఫీలయిపోయాను. అబ్దుల్లా వడి అంటే అది – కాని కాస్త బీడీ కంపు.....

ఒకసారి ఇంకోటి జరిగింది. నేను మా యింటి దగ్గర పరుగెత్తి ట్రాంబండి (రోడ్డు మీద వెళ్ళే రైలుపెట్టె) ఎక్కబోయి పడిపోయాను. కాని మెట్టు దగ్గర పట్టుకున్న ఊస వదల్లేదు – రోడ్డు మీద వంద గజాలు ఈడ్చేసింది ట్రాము – ఎలాగో వదిలాను. తల నుంచి కాలి దాకా వళ్ళంతా దెబ్బలు, అలాగే ఏడుస్తూ ఇంటికెళ్ళి – గుమ్మంలో ఏడుపు మానేసి నవ్వేసి – మా యింటి ఓనర్ – కార్పెంటర్ – అతనికి చూపించాను. వెళ్ళి పడుకో అన్నాడు. "ఇల్లే ఇల్లే – రేడియోకి పోణుం" అన్నాను నవ్వేసి – అతను దెబ్బలన్నిటికీ టించరైడిన్‌కి బదులు టర్పెంటైన్ రాసి – అన్నిటికీ విడివిడిగా చిన్న చిన్న కట్లు కట్టాడు గుడ్డ పీలికలతో – నేను అలాగే పన్నెండు కట్లతో రోడ్డు మీద నుంచున్నాను. రేడియో వాను వచ్చింది. అక్కయ్యగారు నన్ను చూడగానే, "అమ్మో! అన్ని దెబ్బల్తో ఎందుకొచ్చావు రవణా, వెళ్ళి పడుకో" అన్నారు. "పోదు – పడుకోదు ఇవాళ రవణకి పెద్ద హీరో వేషం ఇస్తాను – రావయ్యా రవణా – ఎక్కు" అన్నారు అన్నయ్యగారు – నా మొహం చూసి. వాన్ కిటకిట లాడుతోంది, ఎక్కబోయాను, కుదరలేదు – దెబ్బలు నొప్పి –

"డాయ్! కాలికట్ సోల్జర్ – ఇప్పిడి వాడా" అని వినిపించింది – అబ్దుల్లా! నవ్వుతున్నాడు. అతడి వడిలో కూర్చున్నాను – త్రిల్లయిపోయాను –

• • •

రేడియో ప్రోగ్రాములు గంటసేపు జరిగేవి – కథలు, నాటికలు, పాటలు ఎన్నో.... అవి అయ్యాక అన్నయ్యగారు అందరికీ స్వీటు, హాటు, కూల్‌డ్రింకూ, పిల్లలతో వచ్చిన తల్లితండ్రులకు కాఫీ, టీ యిప్పించేవారు – ఆ టిఫిను ప్రోగ్రాంకి నేనూ, అన్నయ్యగారి అన్నయ్యగారబ్బాయి రాఘవా, తమ్ముడు గోపాల్ ఇన్‌ఛార్జీలమి. ప్రోగ్రాం రిహార్సలు అవుతూండగా పిల్లలెందరో, పెద్దలెందరో లెక్క రాసుకుని కాంటీనుకి వెళ్ళి ఇన్ని టిఫిన్లు, ఇన్ని కాఫీలు అని ఆర్డరు చెప్పేవాళ్ళం. ఆ రకంగా పిల్లల్లో మోతుబర్లం కాబట్టి కాంటీను వాడు మా నేస్తం. మేము ఒక వడ, రెండు కూల్‌డ్రింక్‌లు, కలర్ షోడా – తాగేసేవాళ్ళం. దొంగ లెక్కలు అన్నమాట – సాయంత్రం బిల్లులో కలిపేసేవాళ్ళం. ఓసారి కలర్ తాగుతూ జోకేసుకుని నవ్వాం – నాలుగు చుక్కలు తుళ్ళి చొక్కాల మీద పడ్డాయి – మేమూ చూసుకోలేదు. ఆ రోజు సాయంత్రం ప్రోగ్రాం అయిపోయి టిఫినులు తినేసి అందరం వానెక్కుతుండగా అన్నయ్యగారు 'రవణా, రాఘవా' అని పిల్చారు – కొంచెం

(మిగతా భాగం పత్రికలో చదవండి)



ఏప్రిల్ 8 మాస్టర్ విశ్వం వర్ధంతి

# మరుగు పడిన మాణిక్యం మాస్టర్ విశ్వం

'కళ' అనే మహాసాగరంలో ఎందరో కళాకారులు ఉద్భవించి, తమ ప్రజ్ఞా పాటవాన్ని ప్రదర్శించి, కాలగర్భంలో కలిసి పోతుంటారు. అయినా వారి కళా సాధనను లోకం మరచిపోదు. ప్రజాహృదయాకాశంలో వారు శాశ్వతంగా వెలుగొందుతూనే వుంటారు. శిల్పి మరణించినా, అతడు సృష్టించిన శిల్పం శాశ్వతంగా నిల్చిపోతుంది గదా!

సరిగ్గా 65 సంవత్సరాలకు పూర్వం –
"రాచ పుట్టువునకు రణమందు మృతి కన్న
భాగ్యమేమి అట్టి భాగ్యమొదవ
బెదరి పర రవనమ్ము పెన్నిధి చేరరా
*ప్రేతమంచు పార బేలనమ్మ"*

*(చండిక: 1940)* అనే పద్యంతో కంఠం విప్పిన బాల గాయక నటుడు మాస్టర్ విశ్వం.

తెలుగు చలన చిత్రాలలో కనబడిన తొలి బాటనటుడెవరో కాని, బాలనటునిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న వారిలో మాస్టర్ విశ్వం ఖచ్చితంగా మొదటివాడు. 1940లో విడుదలైన భవానీ పిక్చర్స్ వారి "చండిక"లో బాలవేషం విశ్వానికి చిరుప్రాయంలోనే యశస్సునార్జించి చిత్రసీమలో అతని ఉనికిని సుస్థిరం చేసింది. అప్పటి నుండి విశ్వం ముఖ్య పాత్రలలో తెరపై కనబడిన సినిమాలెన్నో లేకపోయినా చేసిన రెండు మూడు చిత్రాలు చాలు చలన చిత్ర చరిత్రలో ఆతని పేరు శాశ్వతంగా లిఖించడానికి. ఎందుకంటే ఆ చిత్రాలలాంటివి. ఇక తెరవెనుక అంటే సినిమాతో సంబంధం లేకుండా ఆయనకున్న లలిత కళల్లోని ప్రావీణ్యం అందరికీ లభించేటంతటి సులువైనది కాదు. నిజంగా మాస్టర్ విశ్వం



యోగ పురుషుడు.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో 7.1.1932 లో జన్మించిన విశ్వనాథం, తండ్రి పుల్లయ్య సంగీత పిపాసి. దాంతో అప్పట్లో ఆ ప్రాంతాల్లో ప్రసిద్ధులైన బూరుగడ్డ వాస్తవ్యులు మందపాటి వెంకట్రాజును పిలిపించి కొడుకును సంగీతంలో శిక్షణ యిప్పించారు. ఆనాటి కఠోర సాధన, శిక్షణల్లో గడతేరిన విశ్వం తన తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయలేదు. సంగీతం క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. సుమారు ముప్పై వర్ణాలు, డెబ్బై రాగాలు ఆయనకు కరతలామలకం. ఏనాటి సాధనో అయినా మరణించేంతవరకూ కూడా నాలుకపై అపస్వరమనేది లేకుండా పలికేది. అంత పట్టు.

"మా విశ్వం హార్మోనియం వాయిస్తూ పాటలు పాడుతుంటే ఎస్. రాజేశ్వర రావుగారు పాడుతున్నట్టుండేది" అంటారు నాటి హీరో టి.ఎల్. కాంతారావు. ఈ కాంతారావు సతీమణి హైమావతికి హార్మోనియం, గాత్రాల్లో శిక్షణ యిచ్చాడు విశ్వం.

వ్యాపార నిమిత్తం బెజవాడ (నేటి విజయవాడ) వెళ్ళిన పుల్లయ్యతో "మాకు పది, పన్నెండేళ్ళ కుర్రాడొకడు కావాలి! మేం 'చండిక' సినిమా తీస్తున్నాం. మీ ఎరుకలో ఎవరైనా ఉంటే చెబుదురూ" అన్న నిర్మాతల (పారుపల్లి శేషయ్య, కురుకూరి సుబ్బారావు) మాటలకి, "ఎవరో ఎందుకూ! మా అబ్బాయే వున్నాడు. పనికొస్తాడేమో చూడాం"దంటూ నల్గొండలో సంగీతం నేర్చుకుంటున్న విశ్వాన్ని హడావిడిగా విజయవాడ తీసుకువచ్చాడు పుల్లయ్య.

బెజవాడ రామ్మోహన్ స్టూడియోలో మేకప్ టెస్టు చేశారు. కెమెరా కన్నుకి, నిర్మాతలకి అబ్బాయి నచ్చడంతో "చండిక" కోసం బుక్ చేసుకున్నారు. విశ్వనాథం కాస్త విశ్వంగా మారాడు. ఖమ్మం నుండి స్థావరం మద్రాసుకు మారింది.

ఆర్.ఎస్. ప్రకాష్ దర్శకత్వంలో తయారైన "చండిక"లో – ఆ పాత్రేమిటో నిజజీవితమేమిటో తెలియరాని వయస్సులో భేషుగ్గా నటించాడన్న పేరు పొందారు.

ఎప్పటికప్పుడు నిత్యనూతన ప్రవేశికులతో కిటకిటలాడే సినిమా రంగం ప్రతిభావంతులకెప్పుడూ అన్యాయం చెయ్యదు. అదే మాస్టర్ విశ్వం విషయంలోనూ జరిగింది. కోల ముఖం, ఉంగరాల జుత్తు, పాడగలిగే కంఠం, సినిమాకు సరిపడే నటన. యివన్నీ వున్న విశ్వాన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి.

విశ్వం రెండో చిత్రం "భూకైలాస్" (40). ఇందులో పరమేశ్వరుడి ఆత్మలింగం కైకసి మానుడి పాలు కాకుండా కాపాడి భూలోకాన్ని కైలాసం చేసిన మాయ వినాయకుడి (గణేశభట్టు) పాత్రలో నటించారు.

"శాంతారాం శిష్యుడు సుందర్రావు నదకర్ణి "భూకైలాస్" దర్శకుడు. ఆయనకి తెలుగు రాదు. సంభాషణలనన్నింటినీ ఆంగ్ల భాషలోకి అనువదించి చెబుతుంటే, ఆయన

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 20. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 22. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 24. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 29. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 32. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 33. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **అమెరికా తెలుగు కథానిక** | 29 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 38. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 39. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

## విదేశీ చందాదారులకు విన్నపం

విదేశాల్లో ఉన్న 'రచన' చందాదారులు తమ e-mail ID ని తెలియజేయవలసిందిగా పేరుపేరునా కోరుతున్నాము. చందా కాలపరిమితి పూర్తయిన వివరం తెలియజేయడానికి గానీ, పంపిన చెక్కులు అందినట్లు తెలియజెప్పడానికి కానీ వీలుగా ఈ విన్నపం!

RACHANA e-mail : **talpasai@rachana.net; rachanapatrika@hotmail.com; rachanapatrika@yahoo.com**

## రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనే పాఠకులకు ప్రత్యేక విన్నపం

ఇటీవల రైల్వే బడ్జెట్ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖమంత్రిగారు రైల్వేస్టేషన్స్‌లో ఉన్న బుక్‌స్టాల్స్‌ను స్థానిక సంస్థలకో, స్థానిక నిరుద్యోగులకో అప్పజెప్తామన్నట్లు వార్తలు వచ్చేయి. ఇదే జరిగినప్పుడు ఇప్పటిలా రైల్వేస్టాల్స్‌లో 'రచన' కాపీలు లభ్యమవడం అనుమానమే! ఆ కారణంగా రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనుక్కునే పాఠకులు చందాదారులుగా చేరడం అనివార్యం అని గమనించవలసిందిగా కోరుతున్నాము.

## మనియార్డరు ద్వారా చందా పొడిగించే చందాదారులకు విన్నపం

ఇటీవల చాలా సందర్భాలలో ఎం.ఓ. ఫారమ్ మీద మాకు పోస్ట్‌మాన్ అందించే భాగంలో పంపినవారి చిరునామా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. మళ్ళీ ఆ ఎం.ఓ. పంపిన వారు ఉత్తరం రాస్తే గానీ అది ఎవరు పంపారో అర్థం కాని పరిస్థితి ఎదురవుతోంది. ఆ కారణంగా ఎం.ఓ. పంపేవారు తప్పనిసరిగా "Space for communication" అని ఉన్న భాగంలో తమ పూర్తి చిరునామా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.







'చందమామ' తర్వాత, అంతటి స్థాయిలో ఆంధ్రుల మనసులను ఆకట్టుకున్న 'బాల', బాలల పత్రిక కాదు : ఆబాల గోపాల పత్రిక, అందరి మానస పుత్రిక. వినోద, విజ్ఞాన వికాసాల వేదిక. 'రచన' ఫిబ్రవరి సంచికలో ఎడిటోరియల్ చదివిన నాకు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిది.

వందల కొలది పేజీలతో ప్రత్యేక సంచికలను తయారు చేయడంలో మీ సమర్థత గతంలో నిరూపితమైంది. కాబట్టి ఆ కోవలో బాల విహంగ వీక్షణ సంపుటిపై అందరికీ అంచనాలు వుంటై. ఆ అంచనా ఏ మాత్రం వమ్ముకాదని నా ప్రగాఢ విశ్వాసం. సహస్రపుట సమన్విత 'బాల విహంగ వీక్షణ సంపుటి'కై...... సహస్ర కనులతో నిరీక్షణ.

**దాసరి వెంకటరమణ** హైదరాబాద్

*('బాల' - ప్రథమ పిల్లల పత్రిక - ప్రారంభమయిన తర్వాత 'చందమామ' ప్రారంభించబడింది. 'చందమామ' ప్రారంభ మయ్యేంతవరకూ 'బాల' బి.ఎన్.కె. ప్రెస్‌లోనే ముద్రింపబడింది - మీకు తెలుసా? -సం॥)*